కథలు



# నేనున్నాగా...

రంగనాథ రామచంద్రరావు

# నేనున్నాగా...

(కథా సంపుటి)

రంగనాథ రామచంద్రరావు

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**NENUNNAAGAA . . .**

*(Anthology of Stories)*

**Ranganatha Ramachandra Rao**

Mobile: 9290050229

© Writer

| | | |
|---|---|---|
| First Edition | : | July, 2012 |
| For Copies | : | Palapitta Books<br># 16-11-20/6/1/1<br>403, Vijayasai Residency<br>Saleem Nagar, Malakpet<br>Hyderabad - 500 036<br>Ph.040-27678430<br>palapittabooks@gmail.com |
| Printed at | : | Vipla Computer Services<br>(Designers & Multicolour Offset Printers)<br>Nallakunta, Hyderabad - 500 044<br>Ph: 040-27677078, 27676910<br>viplacomputers@gmail.com |
| Price | : | **Rs. 60 /-** |

# మానవత్వాన్ని మేల్కొలిపే కథానికలు

రంగనాథ రామచంద్రరావు మంచి అనువాదకులు, రచయితే కాక ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కూడా ! అందుకే ఆయన రచనలలో విలువల కోసం ప్రాకులాట కనిపిస్తుంది. వివిధ వార, మాస, త్రైమాస పత్రికలతోబాటు ఉపాధ్యాయ, ఐక్య ఉపాధ్యాయ పత్రికలకు రాసిన కథానికలు ఈ సంపుటిలో ఉన్నాయి. వీటిలో అధిక శాతం బహుమతులు పొందినవే ! మన మతికి పదును పెట్టేవే ! !

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలై పోతున్నాయి. మానవత్వం వెల్లివిరియాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది అని చాటి చెబుతాయి రామచంద్రరావు కథానికలు. 'ఇంకా ఎంత కాలం . . .' కథానికలో భార్య, భర్త గురించి అడుగుతుంది "ఇంకా ఎంత కాలం ఖర్చు పెట్టాలి? చెప్పండి డాక్టర్? ఆయన ఇంకా ఎంత కాలం ఉంటారు?" ఆత్మీయ సంబంధాలకూ అర్థం లేకుండా పోయిందని చెబుతుంది ఈ కథానిక.

నేను నిమ్స్‌లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (మీడియా)గా పనిచేస్తున్న రోజుల్లో జరిగిన ఓ సంఘటన చటుక్కున గుర్తొచ్చింది ఈ కథానిక చదవగానే. ఓ భార్య, తన భర్తకి అనారోగ్యంగా ఉంటే చికిత్సకు తీసుకొచ్చి చేర్చింది హాస్పిటల్‌లో. నన్ను కోరితే నేను పర్సనల్‌గా వెళ్ళి ట్రీటింగ్ డాక్టర్నడిగాను–ఇతని ఆరోగ్యం గురించి. కాన్సర్ సెకండరీ స్టేజ్‌లో ఉందని, కొన్ని నెలల కన్నా ఎక్కువ బతకడని చెప్పారు. అదే విషయం ఆమెతో చెప్పాను చాలా నిజాయితీగా. మర్నాడు ఉదయం నేను హాస్పిటల్‌కు వచ్చేసరికి తెలిసిమది ఆమె భర్తను డిశార్జ్ చేయించుకు తీసుకుపోయిందని. ఎలాగూ బ్రతుకడు కదా ఇంకా డబ్బు దండగెందుకనుకుందామె. ఈ సంఘటన ఆధారంగా నేనూ 'ఇది నిజం' అనే కథానిక రాశాను. ఆసుపత్రులలో ఇలాంటి విచిత్ర సంఘటనలెన్నో కనిపిస్తాయి. రామచంద్రరావుగారికి ఆసుపత్రుల గురించి అవగాహనున్నట్లుంది. 'ఇంకా ఎంత కాలం . . . 'తోబాటు 'పునరపి జననం . . . ' కథానిక అందుకు ఉదాహరణలు.

ఈ మధ్య కర్నూలు చుట్టుప్రక్కల ప్రాంతాల్ని ముంచెత్తిన తుంగభద్ర వరదల దారుణం రచయిత మనసు మీద చెరగని ముద్ర వేసిందని చెప్పడానికి ఉదాహరణలు–'నేనున్నాగా . . . ', 'వేయి పడగల నాగేంద్రుడు వచ్చేసినాడప్పో' కథానికలు.

ఈ రెండూ మానవత్వాన్ని తట్టి లేపే కథానికలు. వరదలో కొట్టుకుపోవాల్సిన మంచం మీదున్న మామగార్ని తల్లిలా ఒడిలోకి తీసుకుని 'నేనున్నానుగా . . . 'అంటూ ఓదార్చిన కోడలు విశాలాక్షి మన మనస్సుల్ని కదిలించి, కంట నీరు పెట్టిస్తుంది. ఒళ్ళు దాచుకోకుండా తన పనిని పంచుకున్న ఎద్దు వరదలో పారిపొమ్మని తరిమినా యజమానిని విడిచి పెట్టలేక అక్కడే ఉండి ప్రాణాల్ని విడవడం బండెప్పకే కాదు చదువుతున్న మన గుండెల్ని కలిచి వేస్తుంది 'వేయి పడగల నాగేంద్రుడు వచ్చేసినాడప్పో' కథానికలో.

మీనాలా కొత్తగా కాలేజీ జీవితంలోకి అడుగు పెట్టి డ్రగ్స్‌లాంటి అలవాట్లకు బానిసలు కాకండి, మీ తల్లితండ్రులు మిమ్మల్ని ఇక్కడకు ఎందుకు పంపారో ఆలోచించండని యువతీ యువకుల్ని హెచ్చరించే కథానిక 'దేశమంటే మట్టి కాదోయ్!'

చిత్తశుద్ధి లేని రచయితలకు వాత 'లైన్లు లేవు'. మానవత్వమనే లైనే కట్ అయి కొట్టుకునే వాళ్ళకి కనువిప్పు ఈ కథానిక.

తల్లితండ్రులకు ఒక్క ముద్ద పెట్టని స్వార్ధపరులైన పిల్లలుండవచ్చుగాక, ఆకలితో అలమటించే ప్రక్కవాడినోటికి ముద్దనందించేవాళ్ళు 'ఇంకా ఉన్నా'రన్న ఆశాభావాన్ని అందించారు రంగనాథ రామచంద్రరావు. తాను ప్రక్కదొవల్ని తొక్కడమే కాకుండా భార్యని డొంకల్లోకి నడవమన్న భర్తకి బుద్ధి చెప్పిన భార్య కనిపిస్తుంది మనకి 'యూ ఆర్ సో. . .' కథానికలో. యాసిడ్ ఎటాక్స్‌లో పాల్గొనే మగవాణ్ణి తల్లి కూడా క్షమించదని, తీవ్రంగా శిక్షించడానికి వెనుకాడదన్న సత్యాన్ని సూటిగా చెప్పిన కథానిక 'దేవుడి సాక్షిగా . . . ' .

రామచంద్రరావుగారికి మానవతా విలువలన్నా, వాటిని పెంచే మన సంస్కృతి, సంస్కారమన్నా ఎంత ప్రేమో ఈ కథానికలన్నీ మనకి చెప్పకనే చెప్తాయి. అందరూ చదవాల్సిన కథానికలు. చదివి మరచి పోవాల్సిన కథానికలు కావు. మనల్ని మనం చెక్ చేసుకోవడానికి తోడ్పడే కథానికలు.

'థామస్ మన్రో మళ్ళీ చచ్చిపోయాడు' మనం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన కథానిక. ఆ రోజుల్లో పాలెగాళ్ళ బారి నుంచి తమని కాపాడిన మన్రోని మరచిపోలేక పిల్లలకి. . . వాళ్ళ పిల్లలకి . . . ఆయన పేరుని పెట్టుకుని కృతజ్ఞులు చెప్పుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన సంబరం పాలెగాళ్ళ పాత్రని ప్రభుత్వం తీసుకోవడం . . . నేటి పరిస్థితుల్ని చాలా చక్కగా మన కళ్ళ ముందుంచారు రంగనాథ రామచంద్రరావుగారు. సంపుటిలోని కథానికలన్నీ ఒక ఎత్తయితే, ఈ ఒక్క కథానిక ఒక ఎత్తు. ఎంత ఎక్కువ ఆలోచింపచేసేది అంత మంచి కథానిక అన్న సూత్రం ప్రకారం ఇది మంచి కథానిక. రామచంద్రరావుగారు మంచి కథానికలు ఇంకా ఇంకా రాయాలని కోరుకుంటూ –

సెలవ్.

**వేదగిరి రాంబాబు**

# కృతజ్ఞతలు

* సాహిత్యం పట్ల ఆసక్తి కలిగించిన మా ఊరి గ్రంథాలయానికి....
* నా కథలకు మొదటి పాఠకురాలైన నా భార్య లక్ష్మీకుమారికి ...
* భాషను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని హెచ్చరించే బావకు ...
* నేను రాసిన కొన్ని కథలకు బహుమతులిచ్చి, ప్రచురించి ప్రోత్సాహించిన పత్రికా సంపాదకులకు ...
* ఈ కథల సంపుటికి అభిమానంతో ముందు మాట రాసిన ప్రసిద్ధ కథకులు శ్రీ వేదగిరి రాంబాబుగారికి ...
* 'నవ్య'లో నా కథ 'నేనున్నాగా ... ' ప్రచురించినపుడు కథకు వచ్చిన స్పందన అంతా ఇంతా కాదు. సీనియర్ రచయితలు, ఉద్యోగులు, విద్యార్థులు, గృహిణులు, పండితులు, పోలీసు ఆఫీసర్లు ఇలా ఎందరో స్పందించారు. వారందరికీ ...
* 'నవ్య'లో నా 'థామస్ మన్రో మళ్ళీ చచ్చిపోయాడు' కథ చదివి కర్నూలు, గుత్తి ప్రాంతాల్లో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన శ్రీ ఎన్. నాగేశ్వరరావుగారు ఫోన్ చేసి అభినందనలు తెలిపి, కొన్ని సూచనలూ చేశారు. వారి సహృదయతకు...
* ఈ కథా సంపుటికి నాకు నచ్చినట్టుగా చక్కటి ముఖచిత్రాన్ని అందించిన శ్రీ రమణ జీవి గారికి ...
* నా కథలకు పుస్తక రూపం ఇచ్చి పాఠకుల ముందుకు తెస్తున్న పాలపిట్ట సంపాదకులు శ్రీ గుడిపాటి గారికి ...

నా హృదయపూర్వక కృతజ్ఞతలు !

**– రంగనాథ రామచంద్రరావు**

# విషయసూచిక


1. నేనున్నాగా ........................................................ 9

(వేదుల చినవేంకట చయనులు-నవ్య వీక్లీ నిర్వహించిన కథల పోటీలో విశేష బహుమతి పొందిన కథ)

2. దేశమంటే మట్టి కాదోయ్ ................................................ 20

(ఉపాధ్యాయ మాసపత్రిక నిర్వహించిన సంక్రాంతి కథలపోటీలో ప్రత్యేక బహుమతి పొందిన కథ)

3. లైన్లు లేవు ........................................................ 33

(సాహితీ కిరణం మాసపత్రిక నిర్వహించిన కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ)

4. ఇంకా ఎంతకాలం ................................................... 38

(రమ్యభారతి త్రైమాస పత్రిక నిర్వహించిన కథల పోటీలో ద్వితీయ బహుమతి, సోమేపల్లి పురస్కారం పొందిన కథ)

5. వేయిపడగల నాగేంద్రుడు వచ్చేసినాడప్పో ................................ 47

(చిత్ర, మాస పత్రిక నిర్వహించిన కథల పోటీలో ప్రత్యేక బహుమతి పొందిన కథ)

6 ఇంకా ఉన్నారు. ..................................................... 61

(సాహితీ కిరణం మాసపత్రిక నిర్వహించిన కథల పోటీలో ప్రోత్సాహక బహుమతి పొందిన కథ)

7 పునరపి జననం ...................................................... 68

(రంజని-రాయప్రోలు రామకృష్ణయ్య స్మారక కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ)

8. థామస్ మన్రో మళ్ళీ చచ్చిపోయాడు........................................ 78

(నవ్య వీక్లీ నిర్వహించిన ఉగాది కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ)

9. యూ ఆర్ సో ......................................................... 91

(జాగృతి మాసపత్రిక నిర్వహించిన కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ)

10. దేవుడి సాక్షిగా........................................................ 101

(ఐక్య ఉపాధ్యాయ మాసపత్రిక నిర్వహించిన కథల పోటీలో ప్రోత్సాహక బహుమతి పొందిన కథ)

# "నేనున్నాగా ..."

చీకట్లను చీలుస్తూ సూర్యుడు వేల కాంతులతో ఆకాశంలోకి వచ్చాడు.

అతడి కిరణాల తాకిడికి తుంగభద్ర ఒళ్ళంతా పులకరించినట్టు పరవశంతో పరవళ్ళు తొక్కింది.

గుడిలోని గంట మధురంగా మోగింది.

గుడిగోపురం మీద కూర్చున్న పక్షులు రెక్కలు కొట్టుకుంటూ ఆకాశంలోకి ఎగిరాయి.

మడుగు నీళ్ళ బిందెను మోసుకుంటూ లోపలికి వస్తున్న విశాలాక్షి నేరుగా వంటింట్లోకి వెళ్ళి బిందెను దింపి సంస్కృత పాఠశాలకు వేళ అవుతూ ఉండటం గమనించి కొడుకు మాధవను పిలుస్తూ –'నాయనా ! మాధవా ! పాఠానికి వేళవుతోంది" అంటూ కేకేసింది.

తల్లి పిలుపులు వినిపిస్తున్నా పెరట్లో జామ చెట్టు కింద కూర్చొని రామ శబ్దాన్ని వల్లెవేస్తున్నవాడు తల్లికి తను చేస్తున్న పని తెలిసేలా మరింత గట్టిగా –'రామః రామౌ రామాః ! హే రామ హే రామౌ హే రామాః !!' అని వల్లే వేయసాగాడు.

అంతలో –

పెరట్లోని ఓ మూలలో ఒంటరిగా పొడుగ్గా నుంచున్న మునగచెట్టు మీద కూర్చోనున్న కాకి కావు కావుమని అరిచింది.

మాధవుడు వల్లెవేస్తున్న రామ శబ్దాన్ని ఆపి చెట్టు మీది కాకి వంక చూశాడు.

హఠాత్తుగా వాడికి తల్లి అప్పుడెప్పుడో చెప్పిన మాట గుర్తుకు వచ్చింది. కాకి అరిస్తే తప్పకుండా బంధువులు వస్తారని అమ్మ చెప్పిన మాట మనసులో మెదలటంతో వాడికి ఎక్కడలేని హుషారు వచ్చింది. వాడి చిట్టి బుర్రలోకి ఎన్నో ఆలోచనలు గంతులు వేశాయి. 'బంధువులు ఇంటికి వస్తే' –ఆ ఆలోచనే వాడికి ఎక్కడలేని ఆనందాన్ని కలిగించింది. అందుకు కారణం ఎవరైనా బంధువులు ఇంటికి వస్తే ఆ రోజు ఇంటి వంటకాల్లో వచ్చే మార్పు వాడికి తెలుసు. ఆ పదార్థాలను తను లొట్టలేసుకుంటూ తినటం గుర్తుకు రావటంతో వాడిలో ఒక రకమైన తొందర పెరిగింది. మరుక్షణం వాడి మనసులో

ఎవరు వస్తారు? అనే ప్రశ్న కదిలింది. ఆదోనిలో ఉండే పద్మత్తనా? కర్నూలులో ఉండే వాసు బాబాయా?

మళ్ళీ కాకి అరిచింది.

మాధవ తలెత్తి చూశాడు. అది వాడి వేపే చూస్తున్నట్టు అనిపించింది.

వాడికి దాన్ని చూస్తే రోజూ ఏవో కవర్లు, ఉత్తరాలు తీసుకొచ్చి ఇచ్చే పోస్ట్‌మాన్ గుర్తొచ్చాడు.

వాడికి కాకి కూడా పోస్ట్‌మానే. పాపం బంధువుల రాకను అదేగా తెలిపేది. అందుకే వాడికి అదంటే చాలా ఇష్టంగా అనిపించింది. దానితీదీ దగ్గరకి పిలవాలనుకున్నాడు. అయితే అది అప్పుడెప్పుడో ఎక్కడినుంచో ఓ ఎముక ముక్కను పట్టుకురావటం చూసి తల్లి తరమటం గుర్తొచ్చి ఆ ప్రయత్నం మానుకున్నాడు.

వెంటనే లేచి ఇంట్లోకి పరుగుతీశాడు. తల్లి కనిపించగానే –"అమ్మా ! కాకి అరుస్తోంది. ఇంటికి ఎవరొస్తారు?" అని కుతూహలంగా అడిగాడు.

"ఎవరో ఒకరు వస్తార్లే కన్నా ! ముందు నువ్వు పాఠశాలకు బయలుదేరు" అంది.

"అలాగే " అంటూ కట్టుకున్న తెల్లటి పంచెను పైకి లాక్కుంటూ సంస్కృత పాఠశాల వేపు పరుగుతీశాడు.

కొడుకు వీధి మలుపు తిరిగేంతవరకు వాడి వేపే చూసిన విశాలాక్షి, కొడుకు కనుమరుగు కాగానే వంటింట్లోకి నడిచింది.

గ్యాస్ స్టౌ వెలిగించి పాలు సిమ్‌లో పెట్టింది. భర్త ఏం చేస్తున్నాడా అని వంటింటి కిటికీ గుండా పెరట్లోకి చూసింది.

'పూజ్యాయ రాఘవేంద్రాయ–సత్య ధర్మరతాయచా!' శ్లోకాన్ని వల్లె వేస్తూ బావి గట్టు మీద నుంచుని బావిలోంచి తోడుకున్న చల్లటి నీళ్ళను వొంటి మీద వొంపుకున్నాడు ప్రహ్లాదాచారి.

స్నానం అయిందనిపించి అక్కడే దండెం మీద ఆరవేసిన మడిబట్టతో ఒళ్ళు తుడుచుకున్నాడు. మడి పంచెను తీసుకుని ఒంటికి చుట్టుకుని పెరట్లోంచి నెమ్మదిగా నడుచుకుంటూ దేవుడి గదిలోకి వెళ్ళాడు. అప్పటికే విశాలాక్షి పూజకు కావలసిన వస్తువులన్నీ సిద్ధం చేసి ఉంచింది. ప్రహ్లాదాచారి దేవుడి ముందు పీట మీద కూర్చుని వెండి గిన్నెలో కలిపి ఉంచిన గంధం తీసుకున్నాడు. కణతల మీద, భుజాలమీద, ఛాతీ మీద గంధంతో గుర్తులు వేసుకుని నుదుట బొట్టు పెట్టుకున్నాడు.

వెండి గ్లాసులోని ఉద్ధరిణితో నీళ్ళు తీసుకుని –'ఓం కేశవాయ నమః, ఓం నారాయణాయ నమః, ఓం మాధవాయ నమః, ఓం గోవిందాయ నమః'–అంటూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1339](http://kinige.com/kbook.php?id=1339)**

* * *

**Read other books by Ranaganatha Ramachandra Rao @**

**[http://kinige.com/kbrowse.php?via=author&name=Ranganatha+Ramachandra+Rao&id=141](http://kinige.com/kbrowse.php?via=author&name=Ranganatha+Ramachandra+Rao&id=141)**